క్లుప్తంగా

టీడీపీ ప్రచారంలో పారిశుధ్య కార్మికుడు



టీడీపీ ప్రచారంలో పారిశుధ్య కార్మికుడు ఇజ్రాయేల్

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలం దరిమడుగులో టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న కవలకుంట్ల ఇజ్రాయేల్ ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రతి ఒక్కరికీ కరపత్రాలు పంచుతూ గ్రామమంతా సుడిగాలి పర్యటన చేస్తున్నాడు. ఇజ్రాయేల్ టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రచారం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

లక్ష్మీ చెన్నకేశవుని ఆలయ హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

మార్కాపురం టౌన్: శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం హుండీని లెక్కించగా 9,53,364 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. దేవాలయంలోని హుండీల ద్వారా 43 రోజులకు లెక్కించగా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ పి.కేశవరావు హుండీ లెక్కింపు కార్యక్రమంలో రాజ్యలక్ష్మి సేవా బృందం, వికాస తరంగిణి సేవా సంఘం, దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

80 మద్యం సీసాలు స్వాధీనం

గిద్దలూరు రూరల్: మండలంలోని అంబవరంలో బత్తిని శేషారావు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 80 మద్యం సీసాలను స్థానిక సెబ్ సీఐ కొండారెడ్డి గురువారం స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు గ్రామంలో సోదాలు నిర్వహించిన అనంతరం అతడి వద్ద నుంచి మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. అక్రమంగా మద్యం కలిగి ఉన్నా.. విక్రయించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

గుండ్లమోటును పరిశీలించిన కమిషనర్



గుండ్లమోటును పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసరావు

గిద్దలూరు రూరల్: మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షానికి గుండ్లమోటుకు నీరు చేరడంతో విషయం తెలుసుకున్న స్థానిక కమిషనర్ వి.శ్రీనివాసరావు గురువారం గుండ్లమోటు వద్దకు వెళ్లి పరిశీలించారు. గుండ్లమోటు వద్ద ఉన్న బోర్లు రీచార్జి అవుతాయనే ఉద్దేశంతో కమిషనర్ గుండ్లమోటును పూర్తి స్థాయిలో పరిశీలించారు. నల్లమల అటవీ ప్రాంతంలోని వృథానీరు గుంట్లమోటుకు చేరడంతో ప్రజలకు నీటి సమస్య తీరుతుందన్నారు. గుండ్లమోటుకు లీకేజీలు ఉండటంతో నీరు వృథాగా పోతున్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. ఆయన వెంట ఏఈ శంకర్‌నాయక్, సిబ్బంది మౌలాలీ ఉన్నారు.

గుండ్లకమ్మకు జలకళ



బ్రిడ్జిపై ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది

మార్కాపురం: మార్కాపురం ప్రాంతంలో ప్రవహించే జీవనది గుండ్లకమ్మ నదీ జలకళను సంతరించుకుంది. మూడేళ్లుగా ఎండిపోయి ఉన్న గుండ్లకమ్మకు మంగళవారం కురిసిన భారీ వర్షానికి వరద నీటితో గుండ్లకమ్మ నది ప్రవహిస్తోంది. దీంతో పట్టణ ప్రజలు గుండ్లకమ్మ బ్రిడ్జిపైకి వచ్చి చాలాకాలం తర్వాత నీటితో పారుతున్న నదిని చూసి సంతోషిస్తున్నారు. గుండ్ల బ్రహ్మేశ్వరంలో పుట్టి కంభం, మార్కాపురం, పెద్దారవీడు, త్రిపురాంతకం, కురిచేడు, దర్శి మీదుగా ఒంగోలులోని ఉలిచి దగ్గర సముద్రంలో కలుస్తుంది. గుండ్లకమ్మ నీటితో పారడంతో చాలా గ్రామాల్లో బోర్లు వాడుకలోకి వచ్చాయి. భూగర్భ జల మట్టం పెరిగింది.

పార్టీలో చేరిన వారికి న్యాయం చేస్తాం



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో అన్నా రాంబాబు



వైఎస్సార్ సీపీలో చేరిన వారిని అభినందిస్తున్న అన్నా

- మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు
- జోరు వానలోనూ ఈగలపాడులో ఆత్మీయ స్వాగతం
- వైఎస్సార్ సీపీలో చేరిన 25 కుటుంబాలు

పొదిలి: జగనన్న పాలనను మెచ్చి నమ్మకంతో వైఎస్సార్ సీపీ చేరిన వారికి తగు న్యాయం చేస్తామని, పథకాల్లో, పదవుల్లో తగు ప్రాధాన్యం కల్పిస్తామని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు భరోసా ఇచ్చారు. మండలంలోని ఈగలపాడులో 25 కుటుంబాల వారు గురువారం పార్టీలో చేరారు. వారికి మెడలో కండువాలు వేసి పార్టీలోకి రాంబాబు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ జగనన్న పాలనలో లబ్ధి పొందిన కుటుంబాలన్నీ మద్దతు ఇవ్వటం ద్వారా మరింతగా లబ్ధి పొందవచ్చన్నారు. అన్ని వర్గాల వారి సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగించటంతో ఆ పాలన నచ్చిన ఎన్నో కుటుంబాల వారు పార్టీలో చేరారన్నారు. వారి నమ్మకాన్ని, విశ్వాసాని కాపాడుకుంటామని రాంబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి మాట్లాడుతూ ఈగలపాడులో 25 కుటుంబాల వారు పార్టీలో చేరటం శుభపరిణామమన్నారు. వారికి భవిష్యత్‌లో మేలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పార్టీలో చేరిన 25 కుటుంబాలు

స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో బత్తుల పెద్ద యర్రరెడ్డి, బత్తుల మునలయ్య, బత్తుల మునలారెడ్డి, వెన్నపూస సుబ్బారెడ్డి, తాడిగట్ల కాశిరెడ్డి, తాడిగట్ల సుబ్బారెడ్డి, పులిమద్ది శ్రీను, కురిచేటి సుబ్బయ్య, పులిమద్ది నాసరయ్య, బీసీ కాలనీలో పడిగపాటి వెంకటేశ్వర రెడ్డి,, పడిగపాటి శ్రీనివాసరెడ్డి, వెన్నపూస శంకరెడ్డి, పడిగపాటి రామిరెడ్డి, పులిచెర్ల పెద్ద వెంకటరెడ్డి, పులిచెర్ల చిన వెంకటరెడ్డి, తాడిగట్ల వెంకారెడ్డి, పెమ్మని కోటయ్య, బండి ఆదెయ్య తదితర కుటుంబాల వారు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

జోరు వానలోనూ ఆత్మీయ స్వాగతం

పార్టీ నాయకులు దారం యోగిరెడ్డి, మాజీ సర్పంచ్ వెలుగు వెంకటేశ్వర్లు, యువ నాయకులు బిజ్జం హనుమంతారెడ్డి, సాయిరెడ్డి, వెలుగు నరసింహారావు ఆధ్వర్యంలో అన్నా రాంబాబు తదితరులకు జోరు వానలోనూ ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ బాణసంచా కాలుస్తూ జై జగన్, వర్ధిల్లాలి అన్నా రాంబాబు నాయకత్వం అంటూ యువకులు నినాదాలు చేశారు. మహిళలు, యువకులు సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. గుమ్మడి కాయ దిష్టి తీశారు. ఎస్సీ కాలనీలోనూ పార్టీ నాయకులు బండి శ్యాంసన్, ఎల్లయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి



ప్రచారం చేస్తున్న పద్మ, వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాళ్లు

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి చెందుతుందని గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి పద్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని షరాఫ్ బజారులో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై మీ ఓటు వేయాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యేగా నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలు చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. జగనన్న ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేశారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ గణేష్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాలుగుళ్ల అనసూయమ్మ, బండారు నిర్మలాదేవి, పోలేపల్లె శివ, సునీల్‌రెడ్డి, అపర్ణ, గఫూర్ పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

- వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామ రక్షగా మనల్ని కాపాడతాయని గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గడికోట, వితాముసురుపల్లె, ఉయ్యాలవాడ, దేవనగరం, గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి మెరుగైన సేవలందించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కర్, గడికోట ఎంపీటీసీ పిడుగు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబులరావు యాదవ్, ఎగ్గన్నపల్లె నాగేశ్వరరావు, సురేష్, నెమిలయ్య, రామనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

1862 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు

దర్శి: స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో 1862 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్ అయినట్లు ఆర్వో లోకేశ్వరరావు తెలిపారు. మొత్తం 1886 బ్యాలెట్ ఓట్లు ఉండగా 91 మంది పీఓలు, 180 మంది ఏపీఓలు, 123 మంది పోలీసులు, ఆరుగురు ఎన్‌సీసీ, ఎన్ఎస్‌సీలు, 15 మంది సెక్టార్ అధికారులు, 193 మంది బీఎల్‌ఓలు, 52 మంది డ్రైవర్‌లు, వీడియో గ్రాఫర్‌లు, 253 మంది ఇతర అధికారులు ఓటరు బ్యాలెట్‌లు కలిగి ఉన్నారు. పోలింగ్ కేంద్రంలో పని చేసే ఉద్యోగులకు అన్నీ రకాల వసతులు, భోజనం, తాగు నీరు ఏర్పాట్లను ఆర్వో పరిశీలించారు.

అన్నా గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం

తర్లుపాడు: మండలంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గెలుపు కోసం పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మంగళకుంటలో సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. తుమ్మల చెరువులో సర్పంచ్ షాజహాన్ రసూల్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీని గెలిపించాలని కొరారు. చెన్నారెడ్డిపల్లిలో సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోనికి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. తాడివారిపల్లిలో సర్పంచ్ జాన్‌రత్నం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



మంగళకుంటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ రాజేంద్రప్రసాద్

జగన్నాథపురంలో వైఎస్సార్ సీపీలో చేరికలు

మండలంలోని జగన్నాథపురంలో టీడీపీ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కిరణ్‌తో సహా 10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు శివన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీలు వైఎస్ జగన్ వైపే

- మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్

మార్కాపురం: ఒంగోలు పార్లమెంటు, మార్కాపురం నియోజకవర్గంలోని మైనార్టీలందరూ వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అన్నా రాంబాబులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్ ఓటర్లను కోరారు. గురువారం రాత్రి పట్టణంలోని మైనార్టీలు నివశించే ప్రాంతాల్లో ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా, నజీర్ అహ్మద్, షాదీఖానా కమిటీ చైర్మన్ ఇస్మాయిల్ తదితరులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముస్లింలందరికీ 4 శాతం రిజర్వేషన్లు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని కొనసాగించాలని, ఈ నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. గత 58 నెలల వైఎస్ జగన్ పాలనలో స్వాతంత్య్రం వచ్చిన తర్వాత మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో నామినేటెడ్ పదవులను ఇచ్చి గౌరవించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మైనార్టీ నాయకులు కరీముల్లా పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న షంషేర్ ఆలీబేగ్

జగనన్నకు జై కొడుతున్న ప్రజానీకం

పుల్లలచెరువు: ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్ అందిస్తున్న వైఎస్సా ర్ సీపీకే మా ఓటు అంటున్న వృద్ధులు, అమ్మ ఒడి, రుణమాఫీ వంటి పథకాలు నేరుగా అందిస్తున్న జగనన్నకే మద్దతు ఇస్తామంటున్న మహిళలతో గురువారం ప్రచారం జోరుగా సాగింది. ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా లబ్ధి పొందామంటూ చేతి వృత్తిదారులు, విద్యాదీవెన, వసతిదీవెన అందిస్తున్న జగన్ మామయ్యకే మా ఓటు అంటూ యువకులు వైఎస్సార్ సీపీకే మద్దతు తెలుపుతున్నారు. ఉమ్మడివరం గ్రామంలో బూత్ కమిటీల ఆధ్వర్యంలో తాటిపర్తి చంద్రశేఖర్‌కు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ మైనారిటీ నాయకుల ప్రచారం



పెద్దదోర్నాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మైనారిటీ నాయకులు

పెద్దదోర్నాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో నాయకులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జిల్లా మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, పార్టీ మండల నాయకులు లాలూ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యుడు షేక్ రహీం, నాయకులు షేక్ రహీం, సయ్యద్ బాష, షేక్ బాజావలి, మాజీ సొసైటీ డైరెక్టర్ షేక్ బడే కాశిం.. ఇందిరా నగర్ తదితర ప్రాంతాల్లో తిరిగి ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

సొంత గూటికి వైఎస్సార్ సీపీ నాయకులు



నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: మండలంలోని వెల్లుపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు తొలుత టీడీపీలో చేరి తిరిగి తమ సొంత గూటికి గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో గురువారం ఆయన నివాస గృహంలో చేరారు. వెల్లుపల్లె మాజీ ఎంపీటీసీ ఏరువ బాలవెంకటరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేపీ నాగార్జునరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అందరం కలిసి కట్టుగా ప్రయత్నించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసేలా ప్రతి కార్యకర్త ప్రయత్నించాలన్నారు. వెల్లుపల్లె సర్పంచి రాజశేఖరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబులరావు యాదవ్, భాస్కర్‌రెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలంటూ ఇంటింటా ప్రచారం

కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ గురువారం సాయంత్రం మండలంలోని చినారికట్ల, గనివానిపాడు, నాగంపల్లి గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే అన్నా, చెవిరెడ్డిలను గెలిపిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. బ్యాలెట్ నమూనాలో ఫ్యాన్ గుర్తు చూపిస్తూ ఓటర్లకు అవగాహన కలిపించారు. పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జి.అనూరాధ వెలుగొండయ్య, పావులూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, పెదవెంకటరెడ్డి, ఎంపీటీసీలు ఉడుముల ధనలక్ష్మి బంగారురెడ్డి, కోండ్రు వెంకటేశ్వర్లు, మండల బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారంలో సంజీవరెడ్డి

కోమలతారెడ్డి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న కోమలతారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు

కంభం: మండలంలోని ఔరంగబాద్, తెల్లదిన్నె, ఎల్‌కోట, లింగోజీపల్లి, సూరేపల్లి గ్రామాల్లో గురువారం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు కోమలతారెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన అందిస్తూ పేదప్రజలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను మంచి మెజారిటీ గెలిపించుకోవాలని కోరారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీపీ భర్త చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎల్‌కోట సర్పంచి బాషా, సుబ్బారావు, సబ్బసాని సాంబశివారెడ్డి, నర్రా వెంకట సుబ్బయ్య, బత్తిని రంగయ్య, జగన్, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరరెడ్డి, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, తెల్లదిన్నె కోటయ్య, రావూరి వెంకటరాజు, నాయబ్ ఖాసిం, గోరే ఖాసిం, బొల్లు రాములు పాల్గొన్నారు.

కేపీ, చెవిరెడ్డిలను ఆశీర్వదించండి

బేస్తవారిపేట: ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. మండలంలోని అన్నీ పంచాయతీల్లో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. సంక్షేమ పాలనను అందించే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చెసుకుందామని కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తోందని, ఈ పథకాలు గడప వద్దకే రావాలంటే వైఎస్సార్ సీపీ ఓటేయ్యాలని కోరారు.



బేస్తవారిపేటలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీని ఆదరించాలి

కొమరోలు: లబ్ధిదారులందరికీ నవరత్నాలు, సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనరెడ్డి కోరారు. మండలంలోని రెడ్డిచెర్ల, మల్లారెడ్డిపల్లె గ్రామాల్లో ఆమె గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. కల్పనరెడ్డి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల కరపత్రాలు ప్రజలకు అందచేస్తూ తన భర్త నాగార్జునరెడ్డిని ఆదరించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మానిఫెస్టో అమలుకు సాధ్యం కాదని తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రకటించిన మానిఫెస్టోను నమ్మి ప్రజలు మోసపోయారని, మళ్లీ మోసపోవద్దని తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని సూచించారు. ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసరెడ్డి, మహాలక్ష్మమ్మ, నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కల్పనరెడ్డి

